ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ తహశీల్దార్ డోల కు వినతి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో ఐటిఐ కాలనీ ఆనుకొని ఉన్న జగనన్న లే అవుట్ లో అక్రమంగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోని పేదలకు పంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ సోమవారం తహశీల్దార్ డోల రాజేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి మాట్లాడుతూ ఇప్పటికే ఐటిఐ కాలనీలో ఉన్న జగనన్న లేఅవుట్ లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఇప్పటికే అమ్మకాలు జరపడం చూస్తే రెవిన్యూ యంత్రాంగ అధికారులు ఏ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న రో అర్థమవుతుందని అన్నారు. అమ్మి గారికోనేరు గట్టుపై అక్రమ కట్టడాలు ఉన్నాయని ఏపీ వాల్టా చట్టం ప్రకారం ప్రభుత్వ చెరువు గట్టు మీద ఎటువంటి నిర్మాణాలు చేపట్టడం చట్టరీత్యా నేరమని గతంలో ఆర్డీవో విధులు నిర్వర్తించిన శేష శైలజ అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయాలని పూర్తిస్థాయిలో రెవిన్యూ మున్సిపల్ అధి కారులు దర్యాప్తు చేసి నివేదికలు అందించాలని తెలియజేసిన ఆర్డిఓ ఆదేశాలు పక్కనపెట్టి అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని అయినా సామాన్యత రెవిన్యూ మున్సిపల్ అధికారులు నమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు అండదండలతో స్థానికంగా ఉన్న అధికార పార్టీ నేత చొరవతో భూ కబ్జాదారులు దర్జాగా ఇల్లు నిర్మించుకున్నారని. ఈ వ్యవహారంలో అధికార పార్టీ నాయకులు ఒక్కో ఇంటి పట్టాకు లక్షల్లో వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయని అన్నారు. బొబ్బిలి పట్టణంలో ఇన్ని భూకబ్జాలు జరుగుతుంటే స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు మౌనం వహించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గతంలో ఇందిరమ్మ కాలనీ నకిలీ పట్టాలు అవకతవకలపై కమిటీలు వేశారు. కమిటీలు చేసిన రిపోర్టులు మాత్రం భద్రంగా సంబంధిత శాఖ అధికారులు దగ్గర ఉంచుకున్నారని ఆరోపించారు. మల్లంపేటలో ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు నిర్మించిన సంబంధిత అధికారులు చర్యలు తీసుకుపోవడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్. జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న పాల్గొన్నారు. నా పేరు, నా తమ్ముడి వేణు గోపాల నాయుడు పేరు వాడుకొని ఎవరు కబ్జాలకు పాల్పడినా ఉపేక్షించవద్దు - ఎమ్మెల్యే శంబంగి నా పేరు నా తమ్ముడు పేరు వాడుకొని ఎవరైనా భూకబ్జాలకు పాల్పడితే అటువంటి వ్యక్తులకి నాకు ఎటువంటి సంబంధం లేదని సంబంధిత అధికారులు నిర్భయంగా నిజాయితీగా విధులు నిర్వహించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు సంబంధిత తాసిల్దార్ డోల రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు లకు పత్రిక ముఖంగా తెలియజేశారు.

ప్రభుత్వ స్థలాల కబ్జాపై తాసిల్దార్ డోల రాజేశ్వరరావు కొరడా

పట్టణం ఐటిఐ కాలనీ లో ప్రభుత్వ స్థలాలు కబ్జాపై వచ్చిన వార్త తాసిల్దార్ డోల నాగశ్వరరావు రెవెన్యూ సిబ్బందిని పంపించి సోమవారం ప్రభుత్వ స్థలం కబ్జా చేసి చదును చేసిన స్థలం ప్రభుత్వ స్థలంగా గుర్తించి సదరు స్థలంలో ఇది ప్రభుత్వ భూమి. ఆక్రమణదారులు శిక్షకు అర్హులు అనే బోర్డు పెట్టి ప్రభుత్వ స్థలాలు, కమ్యునల్ స్థలాలు ఆక్రమించినచో చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలం కబ్జా నుండి స్వాధీనం చేసుకున్న తాసిల్దార్ డోల రాజేశ్వరరావుకు రెవెన్యూ సిబ్బందికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రత్యేక విప్లవ అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగనన్నను ఆశీర్వదించండి

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర- శృంగవరపు కోట: పేదలకు నయాపైసా అవినీతి లేకుండా సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సూచించారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో' సోమవారం సాయంత్రం ఎస్.కోట మండలం ముసిడిపల్లి సచివాలయ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వంలో లబ్ది చేకూరిందన్నారు. ముషిడిపల్లిలో 8కోట్ల 29లక్షల 58వేల 28రూ పాయల (8,29,58,028/-) విలువగల లబ్దిదారుల సంక్షేమ పథకాల బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం జగన్ మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎందుకు అవసరమో వాలంటీర్లు, గృహసారథులు గ్రామస్థులకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు వివరించిన అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫోక్ & కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు మోపాడ కుమార్, పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, తలారి అనంత్, స్థానిక నాయకులు కనకం, సీహెచ్.గంగులు, వాజి మహేశ్వరరావు, కోటి, బుదరయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

యువగళం సభా ప్రాంగణంలో భూమి పూజ

చరిత్రలో నిలిచిపోయే విధంగా యువగళం ముగింపు సభ

సభకు హాజరుకానున్న పవన్, బాలకృష్ణ : అచ్చెంనాయుడు



విశాలాంధ్ర-భోగాపురం :యువగళం సభ ద్వారా రానున్న2024 ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తామని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చంనాయుడు అన్నారు. టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర యువగళం ముగింపు సభ నిర్వహించే ప్రాగణంలో కింజరాపు అచ్చెన్నాయుడు, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు సోమవారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో అచ్చెంనాయుడు మాట్లాడుతూ భోగాపురం మండలంలో పోలిపల్లి సమీపంలో ఉన్న భూమాత లేఅవుట్లో డిసెంబర్ 20 న సభ భారీఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా యువగళం ముగింపు సభ ఉంటుందని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 5 లక్షల మంది సభకు తరలి వస్తారని, ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. యువతను మోసం చేసి వై ఎస్ జగన్ అధికారంలోకి వచ్చాడని, వారికీ ఉద్యోగాలు లేవు, పరిశ్రమలు తేలేదు,కనీసం ఉపాధి అవకాశాలు కూడా లేకుండా చేసాడని అన్నారు. యువత కోసం ప్రారంభించిన యువగళంలో అన్ని వర్గాలు ప్రజలు పాల్గొని తమ కష్టాలు తెలిపాం న్నారు. పాదయాత్రకు ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు కల్పించిన మొక్కవోని దీక్షతో 3 వేల కిలోమీటర్లు పాదయాత్ర నారా లోకేష్ సాగించరన్నారు. పాదయాత్ర డిసెంబర్ 18 న ముగించి 'తుని' లో పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు పైలాన్ ఆవిష్కరిస్తారని అన్నారు. ముగింపు సభ ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో నిర్వహించాడనికి వైసిపి ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని అన్నారు.ప్రజాస్వామ్యం లో సభలు నిర్వహించకుండా అడ్డుకోవడం దారుణమన్నారు. ఈ సభకు చంద్రబాబు నాయుడు తో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్,నందమూరి బాలకృష్ణ పాల్గొంటారని అన్నారు. తెలుగుదేశం, జనసేన నాయకులూ అందరు పాల్గొంటారని అందరు ఈ సభ విజయవంతం చేయడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, పొలిట్ బ్యూరో సభ్యులు కళా వెంకటరావు, బండారు సత్యనారాయణమూర్తి, కొండ్రు మురళి,విశాఖ ఎంపీ అభ్యర్థి భరత్ ,ఎమ్మెల్యేలు గణబాబు,నెల్లిమర్ల నియోజక వర్గ టీ డి పి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దేవాంగ సంఘం ఆధ్వర్యంలో వెయ్యిమందికి వస్త్రదానం

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని శ్రీనీలకంటేశ్వర దేవాంగ సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పడాల వీదిలో వస్త్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎస్కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, డిసిసిబి చైర్మన్ వేచలపు చినరామునాయుడు జిల్లా వైసీపీ నేత సూర్యనారాయణ రాజులు హాజరుకాగా వారి చేతుల మీదుగా నిరుపేదలకు దుప్పట్లును పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో దేవాంగ సంఘం అధ్యక్షుడు ఆంధ్ర గోపాల కృష్ణ మాట్లాడుతూ ప్రతీ ఏటా కార్తీకమాసంలో శ్రీబసవేశ్వరస్వామి గణారాధన చేస్తున్నామని, అందులో భాగంగా నిరుపేదలకు వస్త్రధానం చేస్తుంటామని అన్నారు. సోమవారం దాదాపు వెయ్యికి పైగా పేదలకు దుప్పట్లును అతిధిల చేతుల మీద అందజేసారు. ఈకార్యక్రమంలో జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు నేడు సమాజంలో ఎంతో అవసరమన్నారు. ప్రతీ కుల సంఘం తమ కులానికి చెందిన వారికే లబ్ది చేస్తారని, కానీ దేవాంగ సంఘం అన్ని కులాలకు తమ సేవలను అందించడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. ఈసందర్బంగా అతిధిలకు దేవాంగ సంఘం తరుపున ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి గొర్లె సరయు, మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్, జామి ఉప సర్పంచ్ అల్లు పద్మతోపాటు పలువురు నేతలు, దేవాంగ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

59 మందికి లా నేస్తం విడుదల

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలోని 59 మంది యువ న్యాయవాదులకు వైయస్సార్ లా నేస్తం విడుదలైంది. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సోమ వారం జరిగిన ఈ కార్యక్రమంలో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి లా నేస్తాన్ని న్యాయవాదుల ఖాతాల్లో నేరుగా జమ చేశారు. నెలకు రూ.5వేలు చొప్పున ఆరు నెలలకు సంబంధించి రూ.30వేలు మొత్తాన్ని ఒక్కొక్కరికి విడుదల చేశారు. ఈ ఏడాది జూలై, ఆగస్ట్ నెలలకు 59 మందికి, సెప్టెంబర్ నెలకు 57 మందికి, అక్టోబర్ నెలకు 58 మందికి, నవంబర్ నెలకు గాను 57 మందికి విడుదల చేశారు. ఈ 59 మందిలో బిసిలు 39 మంది, ఓసిలు 9, ఎస్సీలు 10, ఎస్టీ ఒక్కరు ఉన్నారు. జిల్లా నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, కలెక్టరేట్ ఎఫ్ సెక్షన్ సూపరింటెంట్ గొట్టాపు రాము, యువ న్యాయవాదులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల సమస్యలు పరిష్కారం చేయాలి

గ్రీవెన్స్ లో ఏఐఎస్ఎఫ్ వినతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో ఉన్న అన్ని గురుకుల పాఠశాలల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సోమవారం జరిగిన గ్రీవెన్స్ లో డిఆర్ఓ అనితకు వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగభూషణం మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారని వారి సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం పూర్తి గా విఫలం చెందిందన్నారు. ప్రతి విద్యార్థికి 38 రూపాయలు మెస్ చార్జీల తో మూడు పూటలా భోజనం ఏ విధంగా పెడతారని ,సరుకులు కూడా సమయానికి ఇవ్వకపోవడం వలన సరైన నాణ్యమైన భోజనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. చలికాలం దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు దుప్పట్లు కొత్తవి పంపిణీ చేయాలని మెడికల్ క్యాంపులు నెలకు రెండు సార్లు జరపాలని కోరారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ సునీల్ ,సహాయ కార్యదర్శి బి.రవికుమార్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

తుఫానుతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మిచౌంగ్ తుఫానుతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తుఫాను ఏర్పడడం వల్ల రైతులంతా తీవ్రంగా నష్టపోయారు అన్నారు. రైతులంతా వేలకు వేలు పెట్టి వడ్డీలకు అప్పులు తెచ్చి మరీ వ్యవసాయాన్ని చేశారు కానీ ఇప్పుడు ఈ తుపాను కారణంగా రైతులు కోలుకోలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రంగు మారిన, మొలకెత్తిన ధాన్యమును ఎటువంటి నిబంధనం లేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలన్నారు. మిల్లర్లు రైతులకు ఎటువంటి ఇబ్బం దులు పెట్టకుండా అధికా రులు జాగ్రత్తలు తీసు కోవాలన్నా రు. అధికారులు గ్రామస్థాయి లో పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేయాలని ఎకరా వరికి 40వేలవాణిజ్య పంటలకు 75వేల ఉద్యాన పంటలకు రూ.లక్ష రైతుకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. కౌలు రైతులను గుర్తించి కార్డుతో నిబంధన లేకుండా నష్టపరిహారం ఇవ్వాలని, రైతులకు అన్ని రకాల రుణాలు మాఫీ చేసి ప్రత్యామ్నాయ పంటలకు కొత్త రుణాలను ఇవ్వాలన్నారు. వెంటనే ఉపాధి హామీ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నారు జనార్దన్, ఏపీ వ్య.కా.స జిల్లా ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు, జిల్లా అధ్యక్షులు కే భీముడు, కాళ్ల కృష్ణ కోటాన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలలుగా ప్రజా పంపిణీలో కందిపప్పు ఇవ్వని ఎండిఎం సిబ్బందిపై చర్యలు చేపట్టాలి

లబ్ధిదారుల ఆవేదన

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం 5,6,7, వార్డుల్లో ప్రజలకు ప్రజా పంపిణీ నిత్యవసర సరుకులు గత 6 నెలలుగా కందిపప్పు లబ్ధిదారులకు ఇవ్వడం లేదని మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఇంటి వద్దకే ప్రజా పంపిణీ నిత్యవసర సరుకులు అందిస్తామని ప్రభుత్వం నియమించిన కొంతమంది వాహనదారులు సరుకులు లబ్ధిదారులకు ఇవ్వడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణం అంతా ఇదే పరిస్థితి రేషన్ బండి వాళ్లను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. శంకర్రావు అడిగితే బొబ్బిలి పట్టణానికి 20 శాతమే కందిపప్పు వస్తుందని అందుచేత ఇవ్వడం లేదని సమాధానం చెబుతున్నారు. ఈ సమాధానానికి నిరసనగా రేషన్ బండి వద్ద ప్రజలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేస్తుందని అన్నారు. మార్కెట్లో కేజీ కందిపప్పు బహిరంగ మార్కెట్లో 200 ఉందని కొనుక్కోలేక పేదల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ప్రజా పంపిణీ రేషన్ షాపులకు వచ్చిన కందిపప్పు కొంతమంది వాహనదారులు నల్ల బజారు తరలిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు పౌష్టికాహారం లేకుండా చేసి ఆ ప్రజలకే జగనన్న సురక్ష పేరుతో వైద్యం చేయించడం అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం కొరకు ప్రజలు పప్పు ధాన్యాలు తినాలని నీతులు చెప్తారు. ప్రజలకు సరైన తిండి లేకుండా చేసి ఆ ప్రజలకు మా ప్రభుత్వం ప్రజల వద్దకు వైద్యం సౌకర్యం కల్పిస్తుందని ప్రచారం చేస్తున్నారు. సిపిఎం పార్టీ అధికారంలో ఉన్న కేరళలో 16 రకాల నిత్యావసర వస్తువులు రేషన్ షాపుల ద్వారా సిపిఎం పార్టీ అందిస్తుందని అన్నారు. మీ ప్రభుత్వానికి నిజంగా ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే అవినీతికి ఆస్కారం లేకుండా ప్రతి నెల కందిపప్పు, పంచదార, గోధుమపిండి, ఆయిల్, లాంటి నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని వైసిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు చుక్క గౌరీ, కృష్ణవేణి రవణమ్మ ప్రజలు పాల్గొన్నారు.

తుఫానుకు పాడైన పత్తిపంట

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలో గల రావికోన గిరిజన పంచాయతీ లో తుఫాను కారణంగా మా జీవనాధారమైన పత్తి పంట నేల రాలి మొలకలు వచ్చాయని కొద్దో గొప్పో ఉన్న పత్తి పంట రంగు మారి నల్లగా తయారైందని రంగు మారిన పత్తి గిట్టుబాటు ధరకు అమ్ముడుపోదని ప్రభుత్వాధికారులు నష్టపరహారమిచ్చి మమ్మల్ని ఆదుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

జగనన్నకు చెబుదాం వినతులను వెంటనే పరిష్కరించాలి: జేసీ

విశాలాంధ్ర-పార్వతీపురం: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలని జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు, ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్ , జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావులతో కలిసి ప్రజలనుండ వినతులను స్వీకరించారు. ప్రజలనుండి వచ్చిన వినతుల పరిష్కారానికై సంబంధిత అధికారులతో మాట్లాడారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మొత్తం 126వినతులను ప్రజలు సామాజిక, వ్యక్తిగత సమస్యలపై అందజేసారు. ఈ కార్యక్రమంలోజిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి బి.జగన్నాథరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి డి.మంజులవీణ, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. శివప్రసాద్, జిల్లా రవాణా అధికారి సి. మల్లిఖార్జున రెడ్డి,జిల్లా ప్రణాళిక అధికారి పి. వీరరాజు, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, డి. ఆర్. డి. ఏ.పి. డి పి.కిరణ్ కుమార్ తదితర్లు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో బాబు భవిష్యత్తుగ్యారంటీ కార్యక్రమం



విశాలాంధ్ర-సీతానగరం/పార్వతీపురం రూరల్/ బలిజిపేట: నియోజక వర్గంలో బాబుష్యూరిటి-భవిష్యత్తుగ్యారంటీ వెనుకబడి ఉండటంతో టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర అదేశాలు సూచనలు మేరకు మూడు మండలాల పరిధిలోని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి రానున్న సాధారణ ఎన్నికలలో టీడీపీ అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోను దేవీచంద్రమౌళి,గొట్టాపు వెంకటనాయుడు, గుంట్రెడ్డి రవికుమార్, మజ్జి వెంకటేశ్,బడే గౌరు నాయుడు బోనుచంటి, చంద్రమౌళి, పోలసత్యనారాయణ, బార్నాల సీతారాం, కె.నారాయణరావు , జి.చంద్ర మౌళి,కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాలనాయుడు, డాక్టర్ భాను ప్రసాద్, బోమ్మినాయిని లక్ష్మణ, బుడితి శ్రీను, బుడితి శ్రీరాములు,సబ్బాన శ్రీను, పెంకి వేణునాయుడు, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టమస్ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం: మండలంలోని కృష్ణపల్లి గ్రామంలో క్రిస్టమస్ పండుగ ఏర్పాట్లు గూర్చి చర్చి ఫాదర్, నాయకులతో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మాట్లాడారు. క్రిస్టమస్ పండుగ ఏర్పాట్లను ఘనంగా చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమం లో క్రైస్తవ సోదరులు పలువురు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తిస్థాయి న్యాయం చేయాలి

అగ్రిగోల్డ్ కస్టమర్స్ & ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్

విశాలాంధ్ర, పార్వతీపురం/బెలగాం: అగ్రిగోల్డ్ కస్టమర్స్ & ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పార్వతీపురం మన్యం జిల్లా ఆధ్వర్యంలో సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో ఒక రోజు నిరసన సత్యా గ్రహ దీక్షను అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. నిరాహారదీక్షలో ముఖ్య అతిథిగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈవి నాయుడు పాల్గొన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుగత అశోక్, టిడిపి సీనియర్ నాయకులు బార్నాల సీతారాం, పొట్నూరు వెంకటి నాయుడు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, జెనసేన నాయకులు వంగల దాలి నాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కన్వీనర్ పి. సంగం, సిఐటియు జిల్లా కార్యదర్శి యమ్మల మన్మధరావులు దీక్షా శిబిరంకు వచ్చి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2018 మార్చి నెలలో నాటి ప్రతిపక్ష నాయకునిగా నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అగ్రిగోల్డ్ బాధితుల దీక్షల శిబిరానికి వచ్చి మన ప్రభుత్వం వచ్చిన మూడు నెలలో 20 వేల లోపు బాధితులకు 1180 కోట్లను చెల్లిస్తానని, 6 నెలలో అగ్రిగోల్డ్ బాధితులందరికీ పూర్తి న్యాయంచేస్తానని, యాజమాన్యం సంగతి నేను చూసుకుం టానని, కోర్టు బాధ్యత నాదేననిచెప్పి ఈ రాష్ట్రంలో ఉన్న 20లక్షల అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబాల ఓట్లతో గెలిచిన ముఖ్యమంత్రి 10, 20 వేల లోపు బాధితులకు కొంతమందికి మాత్రమే 906 కోట్ల మాత్రమే చెల్లింపులు చేశారని ఇంకా రాష్ట్రంలో 3050 కోట్లు ఇవ్వాలని కోరుతున్నాను. అగ్రిగోల్డ్ బాధితుల సొమ్ముతో కొన్ని వేల కోట్ల విలువ చేసే భూములు ఇప్పుడు సిఐడి చేతిలో అటాచ్ చేయబడి ఉన్నాయని, పై ఆస్థుల ను ప్రభుత్వం వారు ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోని లేదా ఆస్థులను వేలం వేసైనా బాధితులకు పూర్తి చెల్లింపులు చేపట్టాలని అన్నారు. బాధితులకు పూర్తి న్యాయం చేయాలని హెచ్చరించారు. కార్యక్రమంలో అగ్రిగోల్డ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సాలాపు అనంత రావు, నాయకులు ఆర్. ఆదినారాయణ, ఆర్. మురళీ డాక్టర్, సాయిరాం, బి. వెంకట రమణ, (చిరు) బిటిఆర్ నాయుడు, బి. బంగారి, రామారావు మహారాణా, వెల్లంకి గోవింద, శ్రీను, సొండి గౌరిశంకరరావు, పాల్తేరు శ్రీను అధిక సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.

వర్కర్ల శ్రమను దోచుకుంటున్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి

ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్

విశాలాంధ్ర -బెలగాం: ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్ మొదలైన కాంట్రాక్టు వర్కర్లకి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓల ప్రకారం సక్రమంగా జీతాలు, పిఎఫ్ డబ్బులు చెల్లించకుండా శ్రమని దోచుకు తింటున్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టి తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో ఎఐటియుసి ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ నేతృత్వంలో సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆఫీసు దగ్గర నిరసన ధర్నా చేపట్టి అనంతరం డిఆర్ఓ జె. వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ప్రకాష్ మీడియాతో మాట్లాడుతూ హాస్పిటల్స్‌లో ఉన్న పేషెంట్లకి ఇబ్బంది కలగకుండా, ప్రాణాలు లెక్కచేయకుండా ఆసుపత్రులను శుభ్రం చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు దగ్గరుండి ప్రతి పనిని పరిశీలిస్తున్న సూపర్వైజర్లుకి టివిటి గ్రూప్ కాంట్రాక్టర్ ఆసుపత్రిని కంటికి రెప్పలా కాపాడుతున్న సెక్యూరిటీ గార్డులకి 2 నెలల జీతాలు చెల్లించకుండా పస్తులు పెట్టి వెట్టిచాకిరి చేయించుకుంటారా అని మండిపడ్డారు. శ్రమకి తగిన జీతం లేక, ప్రతి నెల జీతాలు అందకపోవడం వలన ప్రభుత్వాలు పెంచుతున్న ధరల భారాలను తట్టుకోలేక అప్పులపాలై వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు తక్షణమే అధికారులు స్పందించి తెలంగాణాలో ఉన్న నల్లగొండ జిల్లా ఉన్న టివిటి గ్రూప్ కాంట్రాక్టర్ ను రప్పించి అధికారుల సమక్షంలో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి పెండింగ్ జీతాలు చెల్లించి, ప్రభుత్వం ఇచ్చిన జీవోల ప్రకారం కాంట్రాక్టర్ల చేత జీతాలు, పిఎఫ్ డబ్బులు, ఈఎస్ఐ ఇప్పించి వర్కర్ల సమస్యలు సామరస్యంగా పరిష్కారం చేయ లేని పక్షంలో రానున్న రోజుల్లో ఎఐటియుసి ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు, ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి బుగత అశోక్, యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్.వి.ఎస్ కుమార్, జిల్లా అధ్యక్షురాలు అలజంగి కుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు సింహాద్రి దుర్గారావు, పార్వతీపురం, సాలూరు, కురుపాం, భద్రగిరి, పాలకొండ, చినమేరంగి, సీతంపేట ఆసుపత్రిల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

15న పార్వతీపురంలో జాబ్ మేళా : జేసీ గోవిందరావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఈ నెల 15న పార్వతీపురం పట్టణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు తెలిపారు. ఈ మేరకు సోమవారం జాబ్ మేళా పోస్టర్ ను విడుదల చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ అద్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా పార్వతీపురంలో గాయత్రి డిగ్రీ కాలేజీ లో ఈ నెల 15వతేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాబ్ మేళాలో 16 కంపెనీల ప్రతినిధులు హాజరవు తారన్నారని, ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ , బి.టెక్, ఎంబీఏ చదివిన అభ్యర్థులు అర్హులు అని వారు తమ వివరాలను ఏపీ ఎస్ఎస్‌డిసి వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని జేసీ గోవిందరావు తెలిపారు. వివరాలకై 6305110947, 6303493720 నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దా బి జగన్నాధ రావు, జిల్లా పరిశ్రమల అధికారి ఎం వి కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

దళితులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి : డీహెచ్‌పీఎస్

విశాలాంధ్ర-బెలగాం : దళితులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జెవి ప్రభాకర్ డిమాండ్ చేశారు. దళిత హక్కుల పోరాట సమితి పార్వతిపురం మన్యం జిల్లా కన్వినింగ్ సమావేశంను స్థానిక ఎన్జీఓ హోం భవనంలో తోట జీవన్న అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జె.వి ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను అభివృద్ధి చేయకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాగే దళితవాడలు పందుల దొడ్డిలాగా ఉన్నా పట్టించుకొనే నాధుడే లేదని అన్నారు. దళితులందరూ ఐక్య పోరాటం తోటే ప్రభుత్వాల నుండి తమ కోర్కెలను ఫలించుకోగలరని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన పథకాలు వెంటనే పునరుద్ధరించాలని ఎస్సీ కార్పొరేషన్ కు నిధులు వెంటనే విడుదల చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రెండు లక్షల కోట్లు పెంచాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాన్ని వెంటనే ఆపాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలని, గ్రామీణ ప్రాంత దళితులకు మూడు ఎకరాల భూమి చొప్పున ప%శీ%చాలని, కుల నిర్మూలన కోసం పార్లమెంట్లో చట్టం చేయాలని, సబ్ ప్లాన్ నిధులు విడుదల చేసి సక్రంగా అమలు చేయాలని, దళిత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని తదితర డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్ ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు, అనంతరం దళిత హక్కుల పోరాట సమితి పార్వతీపురం మన్యం జిల్లా కన్వి%శీ%గ్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు గోవా రమేష్, వసంత కుమార్, జిల్లా నాయకులు గరుగుబిల్లి సూరయ్య, పూల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు చిరిగిన గోనె సంచులు ఇవ్వటం అన్యాయం ....

విశాలాంధ్ర-కొమరాడ : రైతులకు చిరిగిన గోనె సంచులు ఇవ్వటం అన్యాయం అని టిడిపి అరకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు దేవకోట వెంకట నాయుడు అన్నారు. మండలంలో పలు పంచాయతీలో ఉన్న కళ్ళల్లో ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా వెంకట్ నాయుడు బుధవారం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న గోను సంచులు నాసిరకం గోని సంచులు అందిస్తుందని ఇప్పటికే రైతులు తుఫాను కారణంగా పూర్తిగా నష్టపోయారని రైతుల నుండి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం నేరుగా కొనుగోలు ధాన్యం చేస్తున్నప్పటికీ రైతులకు ఇస్తున్న గోను సంచులు పూర్తిగా నాణ్యత లోపించిందని మండలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న గోను సంచులు పూర్తిగా నాసిరకంగా ఉన్నాయని ప్రతి రైతు నుండి పది రూపాయలు వసూలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ పది రూపాయలు కడితే మూడు రూపాయల 40 పైసలు చెల్లిస్తుంది కాబట్టి రైతులకు అందిస్తున్న గోను సంచిలో పూర్తి నాణ్యత లేదని చిరిగిపోయిన గోనెసంచులో ఇవ్వటం రైతులను పూర్తిగా మోసం చేస్తున్నట్లుగా వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నరలు దాటిన రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా బాగుపడలేదని ఇప్పటికైనా మన్యం జిల్లా కలెక్టర్ స్పందించి ఉన్నంత అధికారులు రైతులు గోను సంచుల సమస్య పరిష్కరించవలసిందిగా నాణ్యమైన గోను సంచులు అందించవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల రైతులు బత్తిల శీను రైతులు పాల్గొన్నారు.

రైతు సాధికారిక సంస్థ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తుల విక్రయ కేంద్రం

విశాలాంధ్ర-పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రం, మండల పరిషత్ కార్యాలయం నందు రైతు సాధికారిక సంస్థ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తుల విక్రయ కేంద్రం పెట్టడం జరిగింది. ఈ విక్రయ కేంద్రంలో చిరుధాన్యాలతో చేసే తినుబండారాలు ప్రకృతి పద్ధతుల్లో పండించే కూరగాయలను ఉంటాయి. ఈ షాపును ఎంపీపీ దీనమయ్య ప్రారంభించి, ప్రస్తుతము పండించే పంటలు రసాయన ఎరువులతో పండించడం వలన మన ఆరోగ్యం దెబ్బతింటున్నాయి. ఉదాహరణకు, క్యాన్సర్, బిపి, షుగర్, వివిధ రకాల జబ్బులు రావడం జరుగుతుంది. ఈ రసాయన ఎరువులు వల్ల మన భూమి కూడా పాడవుతుంది. అలాకాకుండా మన గిరిజన గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండిస్తున్నారు. స్థలం ఉన్నవారు పొలాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించాలి, పొలం లేని వాళ్ళు ఇళ్ల స్థలాల వద్ద, ఇంటి దగ్గర స్థలం లేని వారు మిద్దె పంటలు పండించుకోవాలి. ప్రకృతి పద్ధతుల్లోని పండించుకోవాలి. ఏ విధమైన వనరులు లేని వారు ప్రకృతి వ్యవసాయం స్టాల్ గుమ్మ లక్ష్మీపురం ఎంఆర్వో ఆఫీస్ వద్ద ఉన్న ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రంలో కొని మంచి ఆహార పదార్థాలు తిని ఆరోగ్యంగా ఉండాలని దీనమయ్య చెప్పడం జరిగింది ముఖ్యంగా మన భూమి ఆరోగ్యాన్ని కాపాడి. మంచి పంటను పండించాలి. ఆ పంటను మనం తినడం వలన మన ఆరోగ్యం మన పిల్లల ఆరోగ్యం మనం కాపాడుకుందాం అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దీనమయ్య, ఈఓ పీఆర్డీ జగదీష్, మోడల్ మండల టీం లీడర్ బై గణేష్ శరత్చంద్ర,ఎంటీ స్వామి నాయుడు, నిర్మల,ఎల్కెభూషణ్, మిన్నారావు,సత్యవతి, గౌరీ హాజరయ్యారు.

విజయాలకై నిరంతరం లక్ష్యం వైపు పయనించాలి : ఆశయ సంస్థ

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి ఆశయ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పుర్రేయ వలస గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు స్ఫూర్తి ప్రదాత అయినా స్వామి వివేకానంద జీవితంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్వీ అప్పలనాయుడు మాట్లాడుతూ మాట్లాడుతూ నేటి సమాజంలో వివేకానంద గురించి నేటి చిన్నతనం నుండే అయన గురించి తెలుసుకోవాలని అయన బాటలో నడవాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందించారు. ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు మరియు యువత వివేకానంద చెప్పిన సందేశం చదవాలని అని నేటి తరం విద్యార్థులు చెడు వ్యసనాలకు భానిషలు కాకుండా మంచి విషాయాలు తెలుసుకోవాలి ఎన్ని ఇబ్బందులు వచ్చినప్పుడు చాలామంది మానసికంగా బలహీనులవుతారు మానసికంగా బలహీనులైన మీరు విజయాలు కోసం నిరంతరం లక్ష్యం వైపు ప్రయాణించాలని వచ్చే సంవత్సరం జనవరి 12 వివేకానంద పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అనంతరం విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటాడిన శివాలయాలు



విశాలాంధ్ర-సీతానగరం: కార్తీక మాసం బుదవారం తో ముగియనుండటంతో సోమవారం ఓం నమః శివాయ, హర హర మహాదేవ శంభోశంకర అంటూ శివాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. నదీస్నానాలు చేసి దీపాలని నదిలో వదిలిన భక్తులు శివాలయాలకు వెళ్లి పూజలు చేశారు.మండలంలోని సీతానగరం, కాశాపేట, గుచ్చిమి, మరిపివలస, గెడ్డలుప్పి, బూర్జ, నిడగల్లు, తామరఖండి, జానుమల్లువలస, గాదెలవలస, లచ్చయ్యపేట గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.వేకువజాము నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు. మరిపివలస, గుచ్చిమి తదితర శివాలయాల్లో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జోగమ్మపేటలో శ్రీ సుబ్బమ్మ పేరంటాలు వార్షికోత్సవం సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు..

మండలంలో 13 శక్తి కేంద్రాలు

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం మండలంలో 13 శక్తి కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని బిజెపి గజపతినగరం నియోజకవర్గ కన్వీనర్ సరిది దుర్గాప్రసాద్ అన్నారు సోమవారం మండల పార్టీ అధ్యక్షులు అరిసెట్టి ఏడుకొండలు స్వగృహ మందు సమావేశం నిర్వహించారు. బూత్ కమిటీలు 5 వంతున శక్తి కేంద్రాల తో పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలు గూర్చి వివరించారు బూత్ కమిటీలు మెంబర్లను వేసి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మండపాక భారతి తదితరులు పాల్గొన్నారు.

67వ రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు డిప్యూటీ స్పీకర్ కోలగట్లచే ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 67వ రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. సోమవారం స్థానిక రాజీవ్ స్టేడియంలో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులతో కొద్దిసేపు ముచ్చటించి అనంతరం పోటీలు ఆరంభించారు. అండర్14 బాలురు, అండర్ 17 బాలబాలికలు, అండర్ 19 బాలబాలికలకు రాష్ట్రవ్యాప్త పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో క్రీడా ప్రోత్సాహానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ఆడదామా ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించి నైపుణ్యాలను వెలికి తీసేందుకు కృషి జరుగుతుందన్నారు. క్రీడలు శారీరక ఉల్లాసంతో పాటు మానసిక ఒత్తిడిని కూడా జయించే అవకాశం ఉందన్నారు. క్రీడారంగంలో రాణించిన వ్యక్తులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు వివిధ జిల్లాల నుండి 960 మంది రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. బాక్సింగ్ అంటే తనకు ఎంతో మక్కువని చెప్పారు. తన 20వ ఏటే బాక్సింగ్ లో తర్ఫీదు పొంది 1980లో స్వచ్ఛందంగా బాక్సింగ్ పోటీలను నిర్వహించినట్లు చెప్పారు. విజయం ఒక్కటే క్రీడలకు కొలమానం కాదని పోటీలలో పాల్గొనడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డోల మన్మధ కుమార్, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు తదితరులు పాల్గొన్నారు.

పోలిపల్లి భూమిపూజలో టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-పార్వతీపురం: యువగళం ముగింపు కార్యక్రమం ఈనెల 20న నెల్లిమర్ల నియోజకవర్గం పోలిపల్లిలో జరగనున్నందున సోమవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో జరిగిన భూమిపూజ నిర్వహించారు.ముగింపు రోజున పెద్ద పైలాన్ ఏర్పాటు కోసం భూమి పూజ చేసారు.రాష్ట్ర, ఉత్తరాంధ్ర జిల్లాల టీడీపీ నాయకులతో పాటు నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, గొట్టాపు వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు. జిల్లాల్లోని నాలుగు నియోజక వర్గాల ఇంచార్జిలు పాల్గొన్నారు.

గిరిజనపాఠశాలల్లో స్థానిక బాషా మాట్లాడే వాలంటీర్లను కొనసాగించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : గత కొన్నేళ్లుగా నిధుల కొరతతో నిలిచిపోయిన సవర భాషా వాలంటీర్లను, మాతృభాష ఆధారిత బహుభాషా విద్య బోధించడానికి గిరిజన ప్రాంత పాఠశాలల్లో స్థానిక బాషా మాట్లాడే వాలంటీర్స్ కొనసాగించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఎస్టీ కమిషన్ చైర్మన్ డివిజి శంకర్రావు ప్రభుత్వంను అభ్యర్థించారు. ఇటీవల చైర్మన్ వివిధ ప్రాంతాలు పర్యటించినప్పుడు ఆయా భాషా వాలంటీర్లు అయిన సవర,గదబ, సుగాలీ, చెంచు తదితర భాషల్ని నేర్పే స్థానిక ఆదివాసీలు వేతనం లేక ఇబ్బందులు పడుతున్న విషయం దృష్టి కి వచ్చింది. వెంటనే స్పందించిన కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ప్రభుత్వం దృష్టి కి తీసుకు రాగా నేడు అన్ని ఐటిడిఎ ల పరిధిలో ఆయా భాషా బోధకుల్ని నియమిస్తూ,బడ్జెట్ విడుదల చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ గిరిజన భాషలు వృద్ధి కొనసాగించాలని తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న గిరిజన నాయకులు మరియు బాషా వాలంటీర్స్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలకు గిరిజన విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మండలంలోని పెదమరికి గ్రామం ఎం.పీ.యు.పి పాఠశాల లో ఎనిమిదవ తరగతి చదువుతున్న హిమరక నాని ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన కరాటే పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపించి ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి కరాటే పోటీలకు అర్హత సాధించినట్లు కోచ్ ఎస్.నాగేశ్వరరావు చీఫ్ కోచ్ జి. గోపాల్ తెలిపారు. విజయం సాధించిన నాని ను పార్వతీపురం మన్యం జిల్లా డీ.ఈవో ఎన్ ప్రేమ్ కుమార్ డి.ఎస్.డి.ఓ వెంకటేశ్వరరావు, ఎస్.జి. ఎఫ్. జిల్లా సెక్రెటరీ డిటి గాంధీ శాలువాతో పూలమాలలు వేసి సన్మానించడం జరిగింది.

నెల్లిమర్లలో 16, 17తేదీల్లో ఎస్ఎఫ్ఐ 31వ జిల్లా మహాసభ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: నెల్లిమర్లలో ఈనెల 16, 17 తేదీల్లో ఎస్.ఎఫ్.ఐ 31వ జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు చినబాబు వెల్లడించారు. ఎస్.కోటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ పవన్ తో కలిసి ఎస్.ఎఫ్.ఐ జిల్లా మహాసభల గోడ పత్రికలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నబాబు మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల కోసం పోరాటాలు చేస్తూ విద్యార్థుల పక్షాన నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. దీంట్లో భాగంగానే ఈనెల 16,17 తేదీల్లో జిల్లా మహాసభ నెల్లిమర్లలో మండలంలో జరుగుతుందన్నారు. ఈ మహాసభకు ప్రతి ఒక్క విద్యార్థి హాజరై జయప్రదం చేయాలని ఎస్.కోట ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ పిలుపునిచ్చింది. ఈ మహాసభలలో 200 మంది విద్యార్థులు ప్రతినిధులుగా పాల్గొంటున్నారని, కార్యక్రమంలో మండల కార్యదర్శి రమేష్, మండల ప్రెసిడెంట్ జ్యోతి, జిల్లా గర్ల్స్ కో కన్వీనర్ కళ్యాణి, రవి చైతన్య చరణ్ పాల్గొన్నారు.

సీఎం జగనన్నతోనే సంక్షేమ రాజ్యం

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపు కోట : సి.ఎం. జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కొనసాగుతుందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలనే దృఢమైన సంకల్పంతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేస్తున్న జయహో జగనన్న పాదయాత్రలో భాగంగా సోమవారం 34వ రోజు కావలి నియోజకవర్గం ఉలవపల్ల గ్రామం స్వాగత్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్దనుండి ఎమ్మెల్సీ రఘురాజు పాదయాత్ర కొనసాగించారు. పాదయాత్ర ప్రారంభమైన తర్వాత ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుని విజయనగరం జిల్లా ఎస్.కోట నియోజకవర్గం ఎల్.కోట మండలానికి చెందిన రాష్ట్ర సాంస్కృతిక, సైన్స్ అకాడమీ డైరక్టర్ గుమ్మడి స్వాతిరత్నం, నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తి మండలం ఉలవపల్ల గ్రామ మాజీ సర్పంచ్ ఇ.వెంకట సుబ్బయ్య కలిసి శుభాకాంక్షలు, సంఘీభావం తెలియజేసి, పాదయాత్రలో పాల్గొన్నారు.

సీతం ఆధ్వర్యంలోవయోవృద్ధులను గౌరవిద్దాం అనే అంశంపై ర్యాలీ

విశాలాంధ్ర-విజయ నగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళా శాల సమగ్రాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా "వయో వృద్ధులను గౌరవిద్దాం" అనే అంశంపై ర్యాలీ నిర్వహిం చారు. దీనిలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని వృద్ధు లను గౌరవించాలని, వారు మనకున్న జ్ఞాన సంపదని, ప్రతి ఒక్కరూ వారిని మంచిగా చూసుకోవడం మన కర్తవ్యం అని ప్రజలలో అవగాహన కల్పించారు. సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ వృద్ధులు ఎదుర్కొనే వివిధ రకాల వేధింపులను గుర్తించడం పరిష్కరించడం యొక్క ప్రాముఖ్యతను గురిం చి తెలియజేసారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి మాట్లాడుతూ వృద్ధులు ఎదుర్కొనే వివిధ రకాల సమస్యల నుండి, మనందరం వారిని రక్షించాలని అది మన బాధ్యత అని తెలియజేశారు. ఈ సందర్భనలో వృద్ధులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారు.

శివారు ప్రాంతాలలో సైతం మౌలిక సదుపాయాలకు కృషి : మేయర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని శివారు ప్రాంతాలలో సైతం మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని మేయర్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం ఒకటో డివిజన్ నందిగుడ్డి ప్రాంతంలో రాజువీధి, హనుమాన్ నగర్ లో 6.80 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న సిసి రహదారులకు, డ్రైన్ లకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సమస్యలేని నగరంగా తీర్చిదిద్దాలన్న ధ్యేయంతో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే నగరంలో అనేక ప్రాంతాలు అభివృద్ధి దిశగా దర్శనమిస్తున్నాయన్నారు. ఒకవైపు మౌలిక సదుపాయాలు కల్పించడం, మరోవైపు ప్రజా అవసరాలను గుర్తించి తాగునీరు సరఫరా చేయడం వంటి అనేక చర్యలు ఈ నాలుగున్నరేళ్ళుగా కొనసాగుతున్నాయన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గుర్తించిన పనులను కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామి మరోసారి గెలిపించాలని ఆమె కోరారు. డిప్యూటీ మేయర్ ముచ్చులయా యాదవ్ మాట్లాడుతూ తమ డివిజన్ ఎంతగానో అభివృద్ధి చెందడానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి కారణమన్నారు. గత పాలకుల హయాంలో తమ డివిజన్ నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. ప్రస్తుతం ఏ ప్రాంతం చూసినా సంపూర్ణ మౌలిక సదుపాయాలతో ప్రజలు నివసించేందుకు అనుకూలంగా ఉందన్నారు. మంచి పాలకులను ఎన్నుకున్నట్లయితే మంచి అభివృద్ధి జరుగుతుందన్నదానికి ఈ నాలుగున్నరేళ్ళు రుజువు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి ముచ్చు శ్రీనివాసరావు, డివిజన్ ఇంచార్జి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని నేడు ప్రారంభించిన విక్షిత్ భారత్ @ 2047లో ఎంవీజీఆర్ విద్యార్థులు



విశాలాంధ్ర-డెంకాడ: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ద్వారా నేడు ప్రారంభించిన విక్షిత్ భారత్ @ 2047లో ఎం.వీ.జీ.ఆర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. భారత ప్రధాన మంత్రి, నరేంద్ర మోడీ వాస్తవంగా విక్షిత్ భారత్ @2047 ఐడియాస్ పోర్టల్‌ను ప్రారంభించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 100వ సంవత్సరమైన 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని భారతదేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, కళాశాలల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విక్షిత్ భారత్ విజన్ ఆర్థిక వృద్ధి, సామాజిక పురోగతి, పర్యావరణ సుస్థిరత మరియు సుపరిపాలనతో సహా అభివృద్ధి యొక్క వివిధ అంశాలను కలిగి ఉంటుందని పేర్కొన్నారు. 2047 నాటికి విక్షిత్ భారత్‌ను ఆదర్శంగా తీసుకుని దానికి సహకరించాలని యువతను ఆహ్వానించడం ద్వారా వారి వినూత్న ఆలోచనలను దేశ నిర్మాణంలో చేర్చడం చాలా ముఖ్యమని నరేంద్ర మోడీ అన్నారు. కళాశాలలు/సంస్థలు మరియు విశ్వవిద్యాలయాలలోని ప్రతి యువకుడు ఈ ముఖ్యమైన దేశ నిర్మాణ సాధనలో పాల్గొనాలని ఆయన కోరారు. పి.సీతారామ రాజు, డైరెక్టర్-ఎం.వీ.జీ.ఆర్, నరేంద్ర మోడీ వర్చువల్ ప్రసంగం తర్వాత విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ రకమైన కార్యక్రమాలను చురుకుగా అనుసరించాలని వారిని కోరారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చే వివిధ రంగాలపై వినూత్న ఆలోచనలను విద్యార్థుల నుండి సేకరించి, స్థిరత్వం దిశగా ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి ద్వారా సామాజిక సంబంధిత కార్యక్రమాలను నిర్వహించడం, ఎం.వీ.జీ.ఆర్ పేరుతో బ్లాగును రూపొందించడం కోసం, విద్యార్థులతో మేధోమథన సెషన్‌లను నిర్వహించాలని ఆయన అధ్యాపక బృందాన్ని అభ్యర్థించారు, మరియు ఆ లింక్‌ను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడం యొక్క ఆవశ్యకతను వివరించారు. ఇది విద్యార్థులను దేశవ్యాప్తంగా కనిపించేలా చేస్తుంది మరియు విక్షిత్ భారత్ ఏ 2047 సాధించడానికి భారతదేశ వృద్ధికి వారి సహకారాన్ని అందిస్తుందని చెప్పారు. ఈ సెషన్‌కు డా. ఆర్.రమేష్, ప్రిన్సిపల్-ఎం.వీ.జీ.ఆర్‌బీ ఎస్.మోహన్ కుమార్ డీన్-విద్యార్థులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సంగమేశ్వర ఆలయ అభవృద్ధికి నిధులు వచ్చేలా కృషి : ఎమ్మెల్యే కంబాల

విశాలాంధ్ర-వంగర: దేశంలో పవిత్రపుణ్యదేవాలయాల్లో ఒకటైన సం గాం సంగమేశ్వర ఆలయ అభివృద్ధి కి గతంలోమంజూరైన కోటి నిధులకు కృషి చేస్తున్నట్లు రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు తెలిపారు. నాల్గవ సోమవారం నాడు సంగమేశ్వరుని దర్శనానికి సంగాం వచ్చారు.సంగమేశ్వరుని దర్శించు కొన్న అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడారు.ఈ ఆలయ అభవృద్ధికి గతంలో కోటి రూపాయలు ప్రభుత్వం మంజూరుచేసిందని,దీనికి రూ. 20 లక్షలరూపాయలు వరకూ డిపాజిట్ చేస్తే కోటి రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తుంది. ఈరూ.20.లక్షల రూపాయలు డిపాజిట్ చేసేప్రయత్నంలో ఉన్నామని, తప్పనిసరిగా నిధులు ప్రభుత్వానికి డిపాజిట్ చేసి,కోటి రూపాయలు నిధులు వచ్చేటట్లు చేస్తామన్నారు. ప్రస్తుతం సంగమేశ్వరఆలయం వద్ద ఉన్నటు వంటీ స్టేజి పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని అంతాబీటలువారిపోయింది. దీని స్థానే గత మూడేళ్ల క్రితం ఆలయసమీ పాన నిర్మించివేసిన పునాదులు అంతా గడ్డి పిచ్చి మొక్కలతో దర్శన మిస్తుంది. అంతే కాకుండా త్రివేణి సంగమం నకు స్నానాలు వెళ్లెందుకున్నటువంటి,త్రివేణి సంగమంలోకి వెళ్లే మార్గాన్ని సువర్ణ ముఖీ, వేఘా వతి,నాగావళి నదుల ఉగ్ర రూపానికి కొట్టుకు పోయింది. దీంతో భక్తులు త్రివేణిసంగమం వద్దకు నేరుగా కిందకు దిగేమార్గం కొట్టుకు పోయింది.అంతే కాకుండా సంగమేశ్వరఆలయం నుండి త్రివేణి సంగమం వద్ద కు భక్తులు వెళ్లటాని కి రహదారి ఏర్పాటు చేయాలి. అంతే కాకుండా ఆలయం వద్దను భక్తులకు లేవట్రీ, బాత్ రూం ల సదుపయాలు లేక భక్తులుఅనేకఇబ్బందులకు గురౌతున్నారు. అంతేకాకుండా త్రివేణి సంగమం వద్ద ను కార్తీక మాసం, మహాశివరాత్రి జతార రోజుల్లో వేళల్లో మహిళా భక్తులు స్నానాలు చేస్తారు, అ సంగమేశ్వరునికి పోటెత్తిన భక్తులు. వంగర డిసెంబరు 11 కార్తీక మాస ఆఖరి,నాల్గవ సోమవారం నాడు సంగాం సంగ మేశ్వరుడు వద్దకు భక్తులు పోటెత్తారు. సంగమేశ్వరునిఆ యలం. లోపలు ఊపిరాడక భక్తులు ఇబ్బందులు వద్దారు. పోలీసులు,ఆలయ అర్చకులు,పెద్దలు ఎంత కంట్రోలు చేసిన ప్పటకీ భక్తులు తాకిడి గంట, గంటకు పెరిగి ఆలయం ను భక్తులుచుట్టుముట్టారు. ఆలయం లోపల, ఆలయ బయట,క్యూలో,త్రివేణి సంగమం వద్దనే కాకుండా, మండలంలో కోనంగి పాడు,వీవీ అర్ పేట,రాజుల గుమ్మడ,గీతనాపల్లి, వంగర, ఎం.శీతా రాంపురం, గీతానాపల్లి, నీలయ్యవలస తదితర శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. ఎటుచూసిన నూ భక్తుల సందడితో శివాలయాలన్నియు కనిపించాయి. శివకేశవులకు అత్యంత ఇష్టమైన కార్తీకమాసనాల్గవ సోమవారం,చివరి సోమవారంఅయి న సందర్భంగా భక్తులు తాకిడి గత మూడు సోమవారాలు కంటే అధికంగా భక్తులతో ఒంతగంట నుండి సాయంకాలం వరకూ భక్తులపోటెత్తారు. అన్నలయాలు శివ నామస్మరణతో జిమారు మోగుతూ జిప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా కార్తీక దీపారాధన చేశారు. రెండు,మూ డేసి గంటలు క్యూలో ఉండి స్వామిని అతికష్టం మీదను దర్శించుకోవడం కనిపించింది.ముందుగాత్రివేణి సంగమం వద్ద మూడునదుల్లో స్నానాలు ఆచరించి భక్తి ప్రపత్తులతో పూజాదికాలు చేశారు.సంగమేశ్వరుని దర్శించుకున్న భక్తులకు అక్కడ అన్న ప్రసాదాలనుఉచితంగా నేఅందజ శారు. అదేవిధంగా మండలంలో కొనంగిపాడు కార్తీక మాస చివర సోమ వారం పురస్కరించు కొని వంగర మండలం కోనంగిపాడు గ్రామంలో వెలసియన్న ఉమా మహేశ్వర సహిత కాశీ విశ్వేశ్వర ఆలయ ప్రాంగణం లో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం మహా వైభవపేతంగా జరిపించారు. ఈ పూజాకార్యక్రమం లో వివిధ గ్రామాల నుండి మహిళా భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమాన్ని జిల్లా హెల్త్ ప్రోగ్రాం అధికారి తనిఖీ

విశాలాంధ్ర-బెలగాం/గరుగుబిల్లి : గరుగుబిల్లి మండలం సంతోషపురం, తోటపల్లి, నాగూరు గ్రామాల్లో మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమాన్ని జిల్లా హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీకా కేంద్రంలో వ్యాక్సిన్, అత్యవసర మందుల కిట్, హబ్ కట్టర్ పనితీరు, అర్హుల జాబితా వివరాలు, కార్యక్రమాన్ని సూచించే పోస్టర్లు పరిశీలించారు. ఏఏ టీకాలు వేసారు, ఆ పిల్లల వయస్సు రికార్డులో తనిఖీ చేశారు. అదేవిధంగా యూవిన్ పోర్టల్ లో ఆన్లైన్ వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ ఈ నెల 11 నుండి 16 వరకు మిషన్ ఇంద్ర ధనుష్ మూడవ రౌండ్ టీకా కార్యక్రమాన్ని కొనసాగించాలని, గతంలో ఏవైనా కారణాల వల్ల టీకా తప్పిన పిల్లలకు ఈ కార్యక్రమంలో పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా తాత్కాలిక జీవనం, వలస జీవన గడిపే వారిని ఆయా పరిధిలో గుర్తిస్తే అక్కడ పిల్లల్లో అర్హులుంటే టీకా వేయాలన్నారు. వివరాలన్నీ అదే రోజు యూవిన్ పోర్టల్ లో ఆన్లైన్ చేయాలన్నారు. టీకా నిర్వహణ గురించి ముందు రోజునే అక్కడ ప్రజలకు తెలియ జేయాలన్నారు. అనంతరం ఆయన అక్కడ వెల్నెస్ కేంద్రాల్లో మందులు, వైద్య పరికరాలు పరిశీలించారు. మాతా శిశు ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ కనబర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు సన్యాసమ్మ, జయగౌడ్, ఏఎన్ఎంలు యశోద కుమారి, కళావతి, సోములమ్మ, ఎంఎల్ హెచ్ పి శ్రావణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయవాదులకు లానేస్తం ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పార్వతీపురం: కొత్తగా లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువ న్యాయవాదులు వృత్తిలో నిలదొక్కుకొని ఉన్నతంగా ఎదిగేలా ప్రభుత్వం లా నేస్తం పథకం క్రింద నెలకు రూ.5 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించి భరోసా కల్పిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు అన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి గూడెం క్యాంప్ కార్యాలయం నుంచి వై ఎస్ ఆర్ లా నేస్తం పథకం క్రింద బటన్ నొక్కి నేరుగా ఆర్థిక సాయాన్ని న్యాయవాదుల ఖాతాలకు విడుదల చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుండి జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఆర్.గోవింద రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ వృత్తిలో ప్రాక్టీస్ పరంగా స్థిరపడేందుకు ఏడాదికి రూ.60 వేలు చొప్పున రెండుదపాలుగా ప్రభుత్వం చెల్లిస్తూ మూడేళ్లకు రూ.1.80 లక్షల ఆర్థిక తోడ్పాటును అందిస్తుందన్నారు. జిల్లాలోని 12 మంది న్యాయవాదులకు రూ. 3.60 లక్షల సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని విధంగా రాష్ట్ర ప్రభుత్వం లా నేస్తం పథకం అమలు చేస్తున్నందున న్యాయవాదులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో న్యాయ రంగంలో ఉన్నతంగా నిలవాలని అన్నారు.అనంతరం జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా యువ న్యాయవాదులకు చెక్కును అందజేశారు.ఈకార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్ర రావు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు సడలించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి: సీపీఎం

విశాలాంధ్ర-పార్వతీపురం: నిబంధనలు సడలించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మీచాంగ్ తుఫాన్ నష్ట పరిహారం చెల్లించడానికి నిధులు కేటాయించాలని కోరుతూ సీపీఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, జి వెంకటరమణ, ప్రభాకర్ జాయింట్ కలెక్టర్ గోవిందరావుకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. తడిసిన, రంగుమారిన, మొలకెత్తిన ధాన్యం కొనుగోలు చేయాలని, నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఆశా కార్యకర్తల డిమాండ్స్ పరిష్కారం చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం: ఆశాకార్యకర్తలకు కనీస వేతనం చెల్లించాలని, పనిబారాన్ని తగ్గించాలని, మొబైల్ వర్క్ శిక్షణ ఇవ్వాలని, రికార్డు లేదా ఆన్లైన్ ఒకే వర్క్ చేయించాలని, 10లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని తదితర డిమాండ్లు పరిష్కారం చేయాలని ఆశా కార్యకర్తల యూనియన్ జిల్లా నాయకురాలు రెడ్డి ఇందిర తెలిపారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు.ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26వేలు చెల్లించాలని, ఏ ఎన్ ఎం, హెల్త్ సెక్రటరీల నియామకాల్లో ఆశాలకు వెయిటేజీనీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.సోమ,మంగళ వారాల్లో కలెక్టరేట్ కార్యాలయాల వద్ద 36గంటలపాటు వంటా వార్పు, ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

చుక్కవానిపాలెంలో కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమం

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి దంపతులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట మండలం, ఎస్.కోట తలారి పంచాయతీ పరిధిలో గల చుక్కవానిపాలెం గ్రామంలో గ్రామ పెద్దలు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న సారథ్యంలో కార్తీక మాస చివరి రోజైన నాల్గవ సోమవారం సందర్భంగా పెంట వారి కల్లాలలో ఏర్పాటు చేసిన కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమానికి శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, విశాఖ టీడీపీ పార్లమెంటరీ తెలుగుయువత ఉపాధ్యక్షులు లెంక శ్రీను, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్యాన విజయ్ కుమార్, ఖాసాపేట జాగరపు ఆదినారాయణ, చుక్క జగన్నాథం, చుక్క సత్యనారాయణ, గనివాడ సన్యాసినాయుడు, వాసిరెడ్డి అప్పలనాయుడు, వాసిరెడ్డి నగేష్, వాసిరెడ్డి సన్యాసి నాయుడు, బండారు వెంకట రమణ, పెంట సత్యం, చుక్క రామునాయుడు, పెంట స్వామినాయుడు, నమ్మి సురిదేముడు, పెంట స్వాములు, పెంట సన్యాసి నాయుడు, పెంట శ్రీరాములు, ఇందనా హర గోపాల్, కొయ్య సన్యాసప్పడు, వాసిరెడ్డి చిన్నం నాయుడు, విశ్వనాథ అప్పలనాయుడు, విశ్వనాధ ఉమ, పెంట చంద్రమ్మ, పెంట రమణమ్మ, పలువురు చుక్కవానిపాలెం గ్రామ పెద్దలు, మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లారీ ఢీకొని మహిళ మృతి

విశాలాంధ్ర-బెలగాం/పార్వతీపురం రూరల్ : లారీ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. పార్వతీపురం రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జి. జయరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జియ్యమ్మవలస మండలం సింగనాపురం గ్రామానికి చెందిన లచ్చిపోతుల పోలమ్మ(39) తన భర్త శంకరరావుతో కలసి పార్వతీపురం మండలం అడ్డాపుశీల గ్రామంలోని శివాలయంను దర్శనం చేసుకుని ప్రధాన రహదారి రోడ్డు ప్రక్కన నిలబడి ఉండగా వీరఘట్టం వైపు నుండి పార్వతీపురం వైపు వస్తున్న లారీ బలంగా ఢీ కొట్టింది. ఈ సంఘటనలో పోలమ్మకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108 వాహనంలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు తనిఖీ చేసి అప్పటికే మృతి చెందిందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. పార్వతీపురం రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జి. జయరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శత శాతం వ్యాక్షినేషన్ లక్ష్యంగా మిషన్ ఇంద్ర ధనుష్



విశాలాంధ్ర-బెలగాం : ప్రమాదకర వ్యాదుల నుండి పిల్లలకు రక్షణ కల్పించేందుకు శత శాతం వ్యాక్షినేషన్ లక్ష్యంగా మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా సోమవారం నుండి ప్రారంభమైందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు అన్నారు. ఈ మేరకు ఆయన వీరఘట్టం - 2 సచివాలయంలో వైద్య సిబ్బంది నిర్వహించిన మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమాన్ని సోమవారం తనిఖీ చేశారు. నిర్దేశించిన మార్గదర్శకాలను టీకా కేంద్రంలో ఏ మేరకు అమలు చేస్తున్నారో పరిశీలించారు. పిల్లలకు టీకా వేస్తున్న తీరును, టీకా అర్హుల వివరాలు, పిల్లల వయస్సు రికార్డులో పరిశీలించారు. శనివారం వరకు కార్యక్రమం కొనసాగించాలని, పలు కారణాల వల్ల గతంలో టీకాలు వేసుకోకుండా మిగిలిన పిల్లలందరికీ టీకా పూర్తి చేయాలని, వివరాలన్నీ యూవిన్ పోర్టల్ లో ఆన్లైన్ చేయాలని వైద్యాధికారిని, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ పిల్లల్లో ప్రమాదకర వ్యాదుల భారి నుండి కాపాడేందుకు పూర్తి స్థాయిలో టీకాలు తప్పనిసరి అని, వ్యాక్సిన్ వేసుకోకుండా మిగిలిపోయిన పిల్లలను గుర్తించి, అవసరమైన వ్యాక్సిన్లు వేసేందుకు ప్రభుత్వం మిషన్ ఇంద్ర ధనుష్ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రస్తుతం మూడవ రౌండ్ జరుగుతుందని అన్నారు. వీరితో పాటుగా షెడ్యూలు ప్రకారం అర్హులైన పిల్లలు, గర్భిణీలకు ఈ కార్యక్రమం ద్వారా టీకా వేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సంవత్సరంలోపు పిల్లలు 849, సం.నుండి ఐదేళ్ల లోపు పిల్లలు 423 మంది, గర్భిణీలు 282 మందికి మిషన్ ఇంద్ర ధనుష్ లో టీకాలు వేయడం జరుగుతుందని అన్నారు. మొదటి, రెండవ రౌండ్ మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమాలు ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉమా మహేశ్వరి, డెమో యోగీశ్వరరెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ సామజిక తనిఖీ

విశాలాంధ్ర-భోగాపురం : జాతీయ ఉపాధి హామీ పథకం సామజిక తనిఖీ ప్రజావేదిక సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద జరిగింది. ఈ ప్రజావేదికలో మండలంలో 2022-23 సంవత్సరంలో ఖర్చు చేసిన సుమారు 18 కోట్ల 39 లక్షల రూపాయలు ఉపాధిహామీ పనులకు సంబంధించి అధికారులు సామజిక తనిఖీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో డ్వామా పి డి ఉమా మహేశ్వరీ, ఎం.పి పి ఉప్పాడ అనూష రెడ్డి, ఎం.పి.పి సలహాదారు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, జెడ్పిటిసి ప్రతినిధి పడాల భాను ప్రకాష్, డివిపి వెంకటరావు, ప్రెసిడెంట్ ఆఫీసర్ జనార్దన, ఎ పిడి లు లక్ష్మణ్, వెంకటనాయుడు, ఎ పి ఒ ఆదిబాబు, సర్పంచ్లు, సెక్రెటరీస్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ కు మహిళ మృతి

విశాలాంధ్ర-పూసపాటిరేగ: గోవింద పురం గ్రామం భరణికానికి చెందిన ఆళ్ల అప్పయ్యమ్మ(35) భర్త లేటు రమణ అనే ఆమె గోవిందపురంలో భవనిర్మాణ కార్మికురాలుగా పనిచేస్తుంది. సోమవారం సాయంత్రం పని ముగించుకొని సామాన్లు శుభ్రపరిచే సమయంలో నీటితో ఉన్న ఇనుప ముక్క విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదవశాత్తు ఆమె విద్యుత్ షాక్ కి గురైంది. వెంటనే స్థానికులు గోవిందపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. సంఘటన స్థలాన్ని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాలకృష్ణ పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. నెల వ్యవధిలో ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు విద్యుత్ శాఖ గురై మరణించడం పట్ల స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత నెల 23న విద్యుత్ వైర్లను పట్టుకొని వ్యక్తి మరణించడం అదే గ్రామంలో జరిగింది.

పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు భద్రత చర్యలు చేపట్టాలి

ఆర్డీవో సాయి శ్రీ

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం స్థానిక గ్రోత్ సెంటర్లో పరిశ్రమల యాజమాన్యాలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు భద్రత చర్యలు చేపట్టాలని ప్రమాదాల నివారణ పై తగు చర్యలు చేపట్టాలని రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ సాయి శ్రీ ఆదేశించారు. సోమవారం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో లోకల్ క్రేసెస్ గ్రూప్ మీటింగ్ రెవెన్యూ డివిజనల్ అధికారి సాయిశ్రీ అధ్యక్షత జిల్లా ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కెమికల్ ఫ్యాక్టరీస్ లో ఏమైనా కెమికల్ యాక్సిడెంట్స్ జరిగినప్పుడు వాటికి తీసుకోవలసిన చర్యలు గురించి వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు మరియు ఇతర కెమికల్ ఇండస్ట్రీ యాజమాన్యం మరియు నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ వారితో లోకల్ క్రేసెస్ గ్రూప్ ని ఏర్పాటు చేశారు.ఈ లోకల్ క్రేసెస్ గ్రూపు చైర్ పర్సన్ రెవిన్యూ డివిజనల్ అధికారి బొబ్బిలి వారు కెమికల్ ఫ్యాక్టరీస్ వారు తీసుకోవలసిన భద్రతా చర్యలు గురించి మరియు ఏమైనా ప్రమాదాలు జరిగితే వాటిపై ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలో చర్చించారు. ఫ్యాక్టరీలోని వర్కర్స్ తీసుకోవలసిన భద్రత నియమాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని యాజమాన్యం వారికి తెలియజేశారు. మెంబర్ సెక్రెటరీ అయినా ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ విజయనగరం వారు కెమికల్ ఫ్యాక్టరీస్ లో మార్క్ డ్రిల్ ను ఆరు నెలలకు ఒకసారి తూచా తప్పకుండా జరిపించాలని తెలిపారు. ఫైర్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో కెమికల్ ఫ్యాక్టరీస్ లో ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని మరియు ప్రథమ చికిత్స శిక్షణా కార్యక్రమాలను రెడ్ క్రాస్ వారి సహకారంతో కార్మికులకు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి వి వి సత్యనారాయణ, బొబ్బిలి ఫైర్ ఆఫీసర్ సాంబమూర్తి, తహశీల్దార్ డోల రాజేశ్వరరావు ఎస్జీవో రాజగోపాల్ నాయుడు, ఎన్నారై మెడికల్ మెడికల్ డాక్టర్ రఘునాథరెడ్డి, సభ్యులు ఆర్ వ్యాస్ బాబు, హెరిటేజ్ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీనివాసరావు, బాలాజీ ఇండస్ట్రీస్ మూర్తి, మరియు కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాపై వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం

విశాలాంధ్ర-సీతానగరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 15నుండి ఫిబ్రవరి 3వరకు 50 రోజుల పాటు పండుగవాతావరణంలో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రాకు సంబంధించి సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో కిట్ల పంపిణీ నిర్వహించారు.ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, ఎంఈఓలు సూరిదేముడు, వెంకటరమణలు ఈ కార్యక్రమంగూర్చి వివరించారు. ఈ కార్యక్రమంద్వారా 15 ఏళ్లు నిండిన యువతీ యువకులంటా గ్రామ/వార్డు సచివాలయంలో రిజిస్ట్రేషన్ ను ఈనెల13లోగా చేసుకోవాలని తెలిపారు. క్రీడలద్వారా గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలోనియువతలోఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, వారిలో ప్రతిభను వెలికి తీయడం, జాతీయ, అంతర్జాతీయ క్రీడా వేదికలో మనయువత నిలబడి ఉంచడానికి ప్రభుత్వం కల్పిస్తున్న మంచి అవకాశమని తెలిపారు. దీనిద్వారా క్రికెట్, వాలీబాల్,కబడ్డీ, ఖోఖో, బాల్బ్యాడ్మింటన్ లలోపోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి సంబంధించి పాఠశాలలకు, సచివాలయాలకు పెద్ద ఎత్తున క్రీడాసామగ్రిని కూడా ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు. అన్నివర్గాల యువత ఆడుదాం ఆంధ్రాకు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సింహాచలం,సురేశ్,ఉదయ్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

నగర సుందరీకరణకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తప్పవ్ : నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీరాములు నాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :నగర సుందరీకరణకు విఘాతం కలిగించే వారి పట్ల చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీరాములు నాయుడు హెచ్చరించారు. ఈ మేరకు 61 సచివాలయ పరిధిలో ఉన్న ప్రణాళికా కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి, ప్రయాసకోర్చి సుందరీకరణ పనులను చేపట్టామని అన్నారు. ఈ నేపథ్యంలో సుందరీకరణకు విఘాతం కలిగించే వారి పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు గోడలపై పోస్టర్లు అతికించడం, గోడరాతలు రాయడం వంటి చర్యలను నిషేధించుతున్నట్లు వెల్లడించామన్నారు. అయినా గాని కొన్ని చోట్ల అక్కడక్కడ ఇటువంటి చర్యలు దర్శనమిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో అట్టి వారిపై ప్రత్యేక దృష్టి కనబరిచి గుర్తించాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై అపరాధ రుసుముగా 10,000 రూపాయలు విధించబడుతుందని స్పష్టం చేశారు. అలాగే నగరంలో విచ్చలవిడిగా వీధివిక్రయదారులు తోపుడుబల్లతో అమ్మకాలు సాగిస్తున్న వారి వల్ల ట్రాఫిక్కునకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జన సమర్థమైన ప్రాంతాలలో మార్జిన్ గీతలు దాటి తోపుడు బళ్ళు పెట్టకుండా చూసేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఒక్కొక్క రహదారిలో కొంతమంది టీం సభ్యులు ఇందుకోసం నిరంతరం పర్యవేక్షిస్తూ ఉంటారని తెలిపారు. మార్జిన్ లైన్లు అతిక్రమించి తోపుడుబల్లతో గాని ఇతర చిరువ్యాపారులు గాని వ్యాపారాలు సాగించినట్లయితే మందలించడంతోపాటు చర్యలు కూడా తీసుకోబడునని స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్లానింగ్ కార్యదర్శులు ప్రత్యేక కృషి సాగించాలని చెప్పారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు సుందరీకరణకు అధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా కృషి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఏసీపీ మధుసూదన రావు,టీపీఎస్ ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు. ...

ధాన్యం కొనుగోలు లో మిల్లర్లు దోపిడీపై అధికారులు దృష్టి సారించండి

వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు ఆవేదన

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: మండలంలో గత సంవత్సరం రైతుల వద్ద రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిన ధాన్యానికి మిల్లర్లు దోపిడీ చేస్తున్నారని, వారికి అగ్రికల్చరల్ అసిస్టెంట్లు సహకరిస్తున్నారని మండల ఉపాధ్యక్షులు సింగిరెడ్డి భాస్కరరావు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అజీరాఫీ జాన్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బంది రైతుల పట్ల, హీనంగా చూస్తున్నారని, వారు పంపిన ధాన్యానికి పూర్తి సమాచారం సిబ్బంది ఇవ్వడం లేదని, మిల్లర్లకు సహకరిస్తున్నారని, అధికారుల పర్యవేక్షణ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.10 కేజీల ధాన్యాన్ని రైతుల వద్ద నుండి మిల్లర్లకు అప్పగించిన సంగతి తెలిసినదే. గ్రామాల్లో ప్రైవేటు వ్యాపారులు ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని వాటిని నిరోధించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. తాసిల్దార్ స్పందించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. జడ్పిటిసి పెద్దింటి రామారావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతు భరోసా కేంద్రాల వద్ద సిబ్బంది పాటించి రైతులకు ఎలాంటి నష్టం జరక్కుండా చూడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి టి మధుసూదన్ రావు, డ్యూటీ ఎన్ చిన్నారావు, సి ఎస్ డి టి స్వర్ణలత, మండల వ్యవసాయ అధికారిని కే శిరీష, అగ్రికల్చరల్ అసిస్టెంట్లు మిల్లర్లు పాల్గొన్నారు.

పిట్టలవలస నీలకంటేశ్వర స్వామి ఆలయంలో పోటెత్తిన భక్తజనం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలో గల రావికోన పంచాయితీ పిట్టల వలస గ్రామంలో స్వయంభుగా వెలసిన నీలకంఠేశ్వర స్వామి ఆలయం సుమారు 200 సంవత్సరాల క్రితం దేవతల వారు నిర్మించారని స్థల పురాణం కార్తీక మాసం ఆఖరి సోమవారం కావున భక్తులు పార్వతీపురం మరియు పరిసర గ్రామ ప్రజలు తండోపతండాలుగా విచ్చేశారు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు కార్తీక మాసం ఆఖరి సోమవారం రోజున ఎమ్మార్ నగరం గ్రామానికి చెందిన రెడ్డి శ్రీరాములు కుటుంబం యాల సింహాచలం కుటుంబం వేల మంది భక్తులకు వనభోజన కార్యక్రమం జరిపించుచున్నారు.

సరైన ప్రణాళిక తో విజయం సాధ్యం'

చీఫ్ విజిలెన్సు ఆఫీసర్ ఆర్ఐఎన్ఎల్ డా. ఎస్.కరుణ రాజు

విశాలాంధ్ర-డెంకాడ: లెండి ఇంజనీరింగ్ కళాశాల , జొన్నాడ, విజయనగరం నందు ఆంధ్ర ప్రదేశ్ యంగ్ థింకర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కోసం "కెరీర్ గైడెన్స్ : ఏ వే అఫ్ లైఫ్ " అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ కి చెందిన -చీఫ్ విజిలెన్సు ఆఫీసర్, ఆర్ఐఎన్ఎల్ డా. ఎస్.కరుణ రాజు, ఐ.ఏఎస్ మాట్లాడుతూ సరియైన ప్రణాళిక తో విజయం సాధ్యం అన్నారు.మరియు కర్నూల్ ఐ.ఐ.టీ.డి .ఏం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కే. వెంకట కృష్ణారావు పాల్గొని విద్యార్థులనుద్దేశించి ఉపన్యసించారు .కార్యక్రమ ముఖ్య అతిధి ఆంధ్ర రాష్ట్రానికి చెందిన కరుణ రాజు విద్యార్థులకు ఒక నిర్దిష్ట స్పష్టమైన లక్ష్యం వుండాలని, దేశ పురోగతి, నిర్మాణం లో భాగస్వామ్యులు అవ్వాలని పిలుపు నిచ్చారు, చదువు ఆరంభం లోనే కెరీర్ ని సరిగా ప్లాన్ చేసుకోకపోతే తర్వాత స్పష్టత లేని గందరగోళ జీవితం సవాలు విసురుతుందన్నారు. విద్యార్థులతో చర్చా గోష్ఠి నిర్వహించి , విద్యార్థుల సందేహాలు నివృత్తి చేసి విలువైన విజయ సూత్రాలను అందించారు. మరో అతిధి కర్నూల్ ఐఐటీడిఏం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కే . వెంకట కృష్ణారావు మాట్లాడుతూ యువత లో దాగున్న నైపుణ్యాలను వెలికి తీసి, దేశ నిర్మాణంలో యువతను భాగస్వామ్యం చేయాలని తమ ఫోరమ్ ద్వారా ఈ ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వీ. వీ. రామారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి వ్యక్తిత్వ వికాస కార్యక్రమ నిర్వహణ వలన యువ విద్యార్థుల్లో దాక్కున్న ప్రతిభను వెలికితీసి దేశ ప్రయోజనాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు, ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకునేందుకు దోహదపడ తాయన్నారు. సంస్థ చైర్మన్ పీ.మధుసూధనరావు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి దోహ దపడే అన్నే అంశాలను బోధించిన ముఖ్య అతిధి డా .కరుణ రాజు, ఐ .ఏ.ఎస్ కి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తమ్మినేని హరిబాబు వందన సమర్పణ చేయగా అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు, డా పి డి శైలజ కార్యక్రమ నిర్వహణ ను చూసుకున్నారు.

భార్యను వేధించిన భర్తకు ఏడాది జైలు శిక్ష

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం మెహర్ కాలనీకి చెందిన పిర్యాది గర్భాపు భవాని (ప్రభుత్వ టీచర్) నెల్లిమర్ల మండలం, జరజాబుపేట గ్రామానికి చెందిన మాతా చంద్రశేఖర్ అనే వ్యక్తితో వివాహం జరిగినదని, వారి దాంపత్య జీవితంలో ఇద్దరు పిల్లలు కలరని భర్త తనను శారీరకంగా మానసికంగా హింసించడం చేస్తున్నాడని , తేదీ 14. 9.2020 న బొబ్బిలి పోలీస్ స్టేషన్లో ఎస్సై . వెలమల ప్రసాద్ రావు కి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు పైన ఎస్సై ప్రసాదరావు కేసు నమోదు చేసి, ఛార్జ్ షీట్ ను కోర్టులో ఫైల్ చేసి అనంతరం సాక్షులను విచారించి, నేరం నిరూపణ అయినందున పిడిఎం కోర్ట్ జడ్జి ఎం సరోజనమ్మ ముద్దాయికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు 2వేలు జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. ఈ కేసులో ప్రభుత్వ అడ్వకేట్ ఎస్. నరేష్ వ్యవహరించారు.. సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టి కోర్టుకు సహకరించిన కోర్టు కానిస్టేబుల్ అయినటువంటి పి.సత్యనారాయణ, పి. రామకృష్ణ ను స్థానిక సీఐ నాగేశ్వరరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

పలు అంశాలపై కార్యదర్శులకు అవగాహన

విశాలాంధ్ర-గజపతినగరం: పలు అంశాలపై గజపతినగరం ఎంపీడీవో ఆఫీస్ నందు మండలంలో గల కార్యదర్శిలకు ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ సోమవారం సమావేశం నిర్వహించారు ఈ నెల 15వ తేదీ నుండి ఆడుదాం ఆంధ్ర 27వ తేదీ నుండి వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఏ విధంగా నిర్వహించాలో సమగ్రంగా వివరించారు ఈ రెండు కార్యక్రమా లు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి డి జనార్దన్ రావు ఇతర అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను అన్నివిధాల ఆదుకుంటాం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే బడ్డు కొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నెల్లిమర్ల నియోజకవర్గం, నెల్లిమర్ల నగరపంచాయతీకి చెందిన 258 మంది దివ్యాంగులకు ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబుతో కలిసి సోమవారం పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, మండల అధ్యక్షులు చనమల్లు వెంకటరమణ, నాయకులు రేగాన శ్రీనివాసరావు, ఎంపీడీఓ రామారావు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగన్ తోనే సాధ్యం.

ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు

విశాలాంధ్ర-వేపాడ: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సీఎం జగన్ తోనే సాధ్యం. రాష్ట్రాభివృద్ధి కారకుడైన సీఎం జగన్ వెంటే జనం నడుస్తున్నారని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అన్నారు. మండలంలోని కొండ గంగుబూడి సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును సోమవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండగంగుబూడి పంచాయతీలో ప్రభుత్వం నలుగున్నరేళ్లలో సుమారు రూ 16.25 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి పనులు సీఎం జగన్ చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం అన్నీ రంగాలకు ప్రాధాన్యతనిచ్చి ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నందున ప్రజాధరణ పెరిగిందని, మరింతగా ఆదరించి సీఎం జగన్ ను మరోసారి సీఎం గా గెలిపించుకోవాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ జోనల్ ఇంచార్జి మెరపల సత్యనారాయణ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు,వైస్ ఎంపీపీలు అడపా ఈశ్వరరావు, దాయిరి ముత్యాలమ్మ, మండల యువజన విభాగం అధ్యక్షులు ఉగ్గిన శ్రీను,ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ సిరికి సత్యనారాయణ, సర్పంచులు దళారీ బంగారయ్య,బోజంకి రామునాయుడు, కోలా సతీష్, మురిపిండి గంగరాజు,గొంప వేమనరాము, వైసీపీ నాయకులు దివదారి శేఖర్, వర్రి సింహాద్రప్పడు, వర్రి కన్నబాబు, నాగిరెడ్డి మురళీ తదితరులు పాల్గొనగా కేజీపూడి ఎస్టీ కాలనీ వద్ద పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే గ్రామంలో నాయకులు పల్లెనిద్రచేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం సతివాడ రైతుభరోసా కేంద్రంలో ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబుతో కలిసి సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తమ పంటలను విక్రయించాలని సూచించారు. 21 రోజుల్లో రైతుల ఖాతాలలో డబ్బులు జమ అవుతాయని చెప్పారు. సాధారణ రకం క్వింటా ధాన్యానికి రూ.2183, గ్రేడ్ ఎ రకానికి రూ.2203 ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, మండల అధ్యక్షులు చనమల్లు వెంకటరమణ, తహశీల్దార్ ధర్మరాజు, మండల వ్యవసాయ అధికారి ఎం పూర్ణిమ, నాయకులు రేగాన శ్రీనివాసరావు, సర్పంచి రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసి రెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు జాకేరులో హిందూ ధార్మిక సమ్మేళనం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని జాకేరు గ్రామంలో మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు హిందూ ధార్మిక సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొందూరు మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన ఆనంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శ్రీనివాస ఆనంద సరస్వతి స్వామి (సాదు) పరిషత్ అధ్యక్షులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో భజన, పండర భజన, తప్పెట గుళ్ళు, కోలాటం గరిడి, గంగిరెద్దు లవారు, ఎరుకల పాట, బుడబుక్కల పాట, డబ్బు కళాకారులు, హరికద,బుర్రకథ, హరిదాసులు, మంగళ వాయిద్యాలు, పారాయణ బృందాలు,శ్రీవారి సేవకులు, మేలుకొలుపు బృందాలు, భవాని, అయ్యప్ప, మాలధారణ గురుస్వామిలు, హాజరవుతా రన్నారు.ఈ కార్యక్రమానికి అన్న ప్రసాదం స్టేజి వ్యవస్థ, గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు అప్పలనాయుడు ఆర్థిక సహాయంతో అందించడం జరుగుతుందని తెలిపారు.

ఆంధ్ర ప్రజలతో ఆటలాడుకుంటోన్న వైసీపీ...

క్రీడల పైన రైతు సమస్యల పైన వినతులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : క్రీడలకు మౌలిక వసతులు కల్పనలో శ్రద్ధ లేని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్ర ప్రజలతో ఆడుదాం ఆంధ్ర అంటూ ఆటలాడుకుంటుందని విజయనగరం నియోజకవర్గ టిడిపి నాయకులు విమర్శించారు జిల్లా కలెక్టరేట్లో సోమవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో క్రీడల పైన రైతు సమస్యల పైన వినతి పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వకుండా పోటీలు నిర్వహించడం ఎన్నికల వరకు ప్రచారానికి మాత్రమేనని అన్నారు విజ్జి స్టేడియంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం టిడిపి హయాంలో ఆరు కోట్ల రూపాయల ఖర్చుతో ప్రారంభించి 90 శాతం పూర్తి చేశామన్నారు నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న దాన్ని పూర్తి చేయడానికి ప్రభుత్వం ఏ ప్రయత్నం చేయలేదని ఆరోపించారు క్రీడల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే దాన్ని పూర్తి చేయాలన్నారు రైతుల విషయంలో కరువు బారిన పడి తుఫాన్ వర్షాలతో పంట నష్టమై అవస్థలు పడుతుంటే ఏ విధమైన పరిహారం ప్రకటించకపోవడం విచారకరమన్నారు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై టిడిపి పోరు కొనసాగిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఐవీపీ రాజు, ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, ఆల్తి బంగారు బాబు, బొద్దల నరసింగరావు , కనకల మురళీమోహన్, గంటా పోల్ నాయుడు, కోండ్రు శ్రీనివాసరావు, మైలపల్లి పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

పిఐబి అదనపు డైరెక్టర్ జనరల్ 12న జిల్లా పర్యటన

విశాలాంధ్ర-విజయనగరం,: కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖలోని పత్రికా సమాచార బ్యూరో(పి.ఐ.బి) కి అదనపు డైరెక్టర్ జనరల్ గా వ్యవహరిస్తున్న డా. ధీరజ్ కకాడియా మంగళవారం జిల్లాలో పర్యటిస్తారు. జిల్లాలో జరుగుతున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అధికారి 12న ఉదయం 10 గంటలకు గంట్యాడ మండలం తాటిపూడి గ్రామ పంచాయతీలో, మధ్యాహ్నం 2-00 గంటలకు డెంకాడ మండలం డి.తాళ్లవలస లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నోడల్ అధికారి బి. తారక ప్రసాద్ తెలిపారు.

వైభవంగా శ్రీబసవేశ్వర గణారాధన: 5వేలమందికి పైగా అన్నదానం



విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలో శ్రీబసవేశ్వరుని గణారాధన కార్యక్రమంను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పేదలకు వస్త్ర దానం చేసారు. జామిలోని దేవాంగుల సంఘం ఆధ్వర్యంలో ఈకార్యక్రమం ప్రతీ ఏటా నిర్వహిస్తున్నారు. సాయంత్రం కుల ఆచారం ప్రకారం భద్రకాళీ పూజలు చేసి పడాలవీదిలోని బసవేశ్వరుని ఆలయం ఆవరణలో దూపాన్ని వేసారు. పూజఅనంతరం దాదాపు 5వేలమందికి పైగా భక్తులుకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈఏడాది గణారాధన కార్యక్రమం విజయవంతంగా ముగిసినందుకు నీలకంఠేశ్వర దేవాంగుల సంఘం అధ్యక్షుడు ఆంధ్ర గోపాల కృష్ణ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ మండల పదాధికారులు ఎంపిక..

మండల ప్రధాన కార్యదర్శిగా పదాల రవి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్ కోట పట్టణంలో ఉన్న శ్రీ పైడిమాంబ ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ ఎస్.కోట మండల ముఖ్య నాయకుల సమావేశం పార్టీ మండల అధ్యక్షులు దాశెట్టి దానరధి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కన్వీనర్ ఎలమంచిలి ప్రసాద్, మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి దొడ్డి సూర్యారావు హాజరయ్యారు. జిల్లా పార్టీ ఆమోదం మేరకు మండల పదాధికారులను ప్రకటించటించారు. మండల ప్రధాన కార్యదర్శిగా పదాల రవి, ఉపాధ్యక్షులుగా గనివాడ బంగారు నాయుడు, బొండపల్లి చంద్రశేఖర్, దాసెట్టి రవణమ్మ, కార్యదర్శులుగా లంక సాంబమూర్తి, పి. ధర్మారావు, బురిడి వెంకట్రావు, ఎర్ల కాంతం, కాండిపల్లి కృష్ణ, కోశాధికారిగా లక్కోజు శ్రీనివాసరావు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా ఎలమంచిలి శారద, కిసాన్ మోర్చా అధ్యక్షులుగా అల్లు వెంకట కిరణ్, ఓబిసి మోర్చా అధ్యక్షులుగా మేడిశెట్టి లక్ష్మణరావు, ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా మురుకుర్తి జగన్నాథం ఎన్నికయ్యారు.

జగనన్నకు చెబుదాంకు 198 వినతులు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని సంయుక్త కలెక్టర్ మ11యూర్ అశోక్, ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత, డిప్యూటీ కలెక్టర్ డి. వెంకటేశ్వర రావు, బి.సుదర్శన దొర, కె.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ సుమబాల తదితరులు వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు వాటి పరిష్కారం కోసం పంపించారు. జగనన్నకు చెబుదాంకు మొత్తం 198 వినతులు అందగా వీటిలో అత్యధికంగా రెవిన్యూ శాఖకు సంబంధించి 138, డి.ఆర్.డి.ఏ.కు 10, గ్రామ, వార్డు సచివాలయాల విభాగానికి 23, జిల్లా పంచాయతీ విభాగానికి 15 చొప్పున , గృహనిర్మాణ శాఖకు 03, మునిసిపల్ శాఖకు 06, వైద్య ఆరోగ్యశాఖకు 02, జిల్లా పంచాయితీ శాఖకు 15 వినతులు అందాయి. ఆయా శాఖలకు అందిన వినతులను సకాలంలో అర్జీదారుల సంతృప్తిమేరకు పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశించారు.

ఆడుదాం ఆంధ్ర రిజిస్ట్రేషన్లు వేగంగా చేయాలి

స్పందన అనంతరం సంయుక్త కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 15 నుండి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఉన్నందున మండల ప్రత్యేకాధికారులు వారికి ఇచ్చిన లక్ష్యాలను తప్పక నెరవేర్చాలని, రిజిస్ట్రేషన్ వేగం పెంచాలని సూచించారు. ఈ విషయం లో వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. క్రీడలకు అవసరమగు గ్రౌండ్ ప్రిపరేషన్ కూడా చేయాలని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ప్రకృతి వ్యవసాయ ఉత్పులతో ఆరోగ్యం లభిస్తోందని ప్రకృతి వ్యవసాయం ఉత్తరాంధ్ర రీజనల్ అధికారి ప్రకాష్ తెలిపారు. నెల్లిమర్ల ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ని సోమవారం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పండించిన పంటలను వాడితే రోగాలకు దూరంగా ఉండొచ్చన్నారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ బంగారమ్మ, ఎంపీడీఓ రామారావ తదితర్లు పాల్గొన్నారు.

పార్వతీపరమేశ్వరుల కళ్యాణనానికి పోటెత్తిన భక్తులకు అన్న సమారాధన

విశాలాంధ్ర-పాచిపెంట: పనుకువలస పంచాయతీ పెద్ద చీపురు వలస గ్రామ సమీపంలో ఉన్న పారమ్మ కొండమీద సోమవారం దేవాదాయ శాఖ అధికారి టి రమేష్, పనుకువలస పంచాయతీ సర్పంచ్ సీతారాం ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని తిలకించేందుకు పాచిపెంట మండలం తో పాటు పలు గ్రామాలకు చెందిన వేలాది భక్తులు హాజరై పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని తిలకించారు భక్తిశ్రద్ధలతో దంపతులు పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని మంచాల జమ్మయ్య, లక్ష్మి దంపతులు, కోట రవి కుమార్, స్రవంతి దంపతులు, లచ్చుపాతల గోపాలరావు, కల్పన దంపతులు, కోట్యా కుమార్, పద్మ దంపతులు కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. కార్తీకమాసం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆఖరి కార్తీక సోమవారం కావడంతో పారమ్మ కొండమీద జరుపుతున్న కళ్యాణ మహోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. కళ్యాణ మహోత్సవం అనంతరం పారమకొండ దేవస్థానం భక్త బృందం వేలాది సంఖ్యలో పాల్గొన్న అమ్మవారి భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. పారం కడ దేవస్థానం క్రింద ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమానికి సాలూరు పట్టణం, సాలూరు మండలం, పాచిపెంట మండలాల నుండి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు దేవస్థానం భక్త బృందం సాలూరు పట్టణం నుండి ఏపీఎస్ఆర్టీసీ బస్సులను మరియు లారీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పార్వతి పరమేశ్వరుల కళ్యాణం మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగనీయకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగనీయకుండా ఉండేందుకు సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల పోలీస్ స్టేషన్ కు సంబంధించిన పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని సాలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ ధనంజయ రావు తెలిపారు.

ఎమ్మార్ నగరంలో ఈవీఎంలపై అవగాహన

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలో గల ఎంఆర్ నగర్ గ్రామంలో 65 66 67 ఈవీఎంల మిషన్లపై ఎన్నికల సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వార్డుల్లో ఈవీఎం వివి పాట్లను ప్రదర్శించి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు ప్రజల్లో ఈవీఎం మిషన్ల పై అపోహలను తొలగించేందుకు ప్రదర్శిస్తున్నామని సిబ్బంది తెలిపారు దీనివల్ల ఎన్నికల్లో ప్రజలకు ఓటింగ్ విషయంలో ఎంతో అవగాహన ఉంటుందని సిబ్బంది తెలిపారు.

కళా మాటల్లో ఆవేదన కనిపిస్తోంది....

టీడీపీ అధికారంలోకి రాదని ముందే తెలిసిపోయింది

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-జామి: తెలుగుదేశం పార్టీ పోలిట్బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కిమిడి కళావెంకటరావు రానున్న ఎన్నికలలో టీడీపీ అధికారంలోకి రాదని తెలిసి తీవ్ర ఆవేదన చెందుతున్నారని, అబాధతోనే ఆయన జగన్ మోహనరెడ్డి ప్రభుత్వంపై పసలేని ఆరోపణలు చేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జామి వచ్చిన ఆయన స్థానికంగా విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలనలో అంతా సుభిక్షంగా ఉందని, ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎలాగైనా అధికారం చేపట్టాలనే కలలు గన్న ఆపార్టీ నేతలకు ప్రజల ఆదరణ జగన్కే వుందని తెలిసిందన్నారు. రాష్ట్రంలో రైతులుకు ఈప్రభుత్వం విత్తనాలు వేసే సమయంనుంచి ధాన్యం కొనుగోలు వరకు ఎంతో అండగా ఉందన్నారు. గతంలో టీడీపీ హాయాంలోలాఠీచార్జి దెబ్బలు తిని విత్తనాలు ఇచ్చే సంస్కృతినుంచి నేడు జగన్ పాలనలో నేరుగా రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతుల వద్దకే చేరుతున్నాయన్నారు. గతంలో మాదిరి దళారీ వ్యవస్థ లేకుండా చేసిందన్నారు. రోజుకు 9గంటలు విద్యుత్ ఇచ్చి రైతు పక్షపాతి ప్రభుత్వంగా ఘనత సాదించిందన్నారు. జిల్లాలో ఈఏడాది సాగు నీరు ఇవ్వలేదని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వాస్తవానికి గతఏడాది 3లక్షల 51వేల ఎకరాలలో నాటు వేయగా ఈఏడాది అదనంగా 538 ఎకరాలు వేసాని సంగతి తెలుసుకోవాలన్నారు. పార్వతీపురం నుంచి ఎచ్చెర్ల వరకు ఉన్న కాలవలన్నిటిలోనూ ఉపాధి పథకంలో పూడికలు తీయించిన సంగతి తెలుసుకోవాలన్నారు. ఈప్రాంతం అంతా వరి ప్రాదాన్యత కలిగిన ఉన్న విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి జగన్ వెంటనే పంటనష్టంను పూర్తిగా నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో చేసిన ఘనకార్యాలును ప్రజలు నేటికీ మరిచిపోలేదన్నారు. రైతుకు ఎట్టిపరిస్థితిలోనూ నష్టం లేకుండా చేస్తామని, రంగమారిన ధాన్యాన్ని తీసుకోవడం జరుగుతుందన్నారు. దీని కోసం ముఖ్యమంత్రి ఆదేశాలు విడుదల చేసారన్నారు. రాజకీయాల కోసం తప్పుడు మాటలు చెప్పవద్దని టీడీపీ నేతలకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, డిసిసిబి చైర్మన్ వేచలపు చినరామునాయుడు,జెడ్పిటిసి గొర్లె నరయు, మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరక్టర్ చలుమూరి సత్యారావు తదితరులు పాల్గొన్నారు.